క్లుప్తంగా

గణేష్ థియేటర్ వీధిలో అన్నదానం

తగరపువలస: చిట్టివలస గణేష్ థియేటర్ వీధి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి వద్ద సోమవారం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా శ్రీలక్ష్మీ గణపతి హోమం



చిప్పాడ మండపం వద్ద లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్న కమిటీ ప్రతినిధులు

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడలోని గణపతి ఉత్సవ మండపం వద్ద సోమవారం నిర్వాహకులు శ్రీలక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. అర్చకుడు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం ఈ హోమం నిర్వహించినట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సుత్తమ్మతల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎర్రయ్య రెడ్డికి ఘన నివాళి



ఎర్రయ్యరెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిల్ల ఎర్రయ్య రెడ్డి వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ కూడలిలోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. కార్మిక సంఘ నాయకునిగా, భీమిలి మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలు అందించడమే కాకుండా కబడ్డీ, క్యారమ్స్ క్రీడాకారునిగా సుపరిచితుడని కొనియాడారు. చిల్ల బాబయ్యరెడ్డి, గొండేల అప్పారావు, దల్లి అప్పలరెడ్డి, మునకాల ఆదినారాయణరెడ్డి, నీలాపు శంకరరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి, సరగడ ఈశ్వరరావు, బోర రామారావు, డెక్కతి శ్రీనివాసరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

ఉచిత వైద్య శిబిరం రేపు

భీమునిపట్నం: రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారుల సంక్షేమ సంఘ భీమిలి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం వినికిడి సమస్యపై ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు టి.భీమారావు, ఎం.ఆనందరావు సోమవారం తెలిపారు. ఇక్కడి బీచ్ సమీపంలోని గ్రంథాలయం ఎదురుగా ఉన్న కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు శిబిరం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాలాజీనగర్ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులు

తగరపువలస: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇండోర్ హాల్‌లో ఈ నెల 1న కిక్ బాక్సింగ్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జీవీఎంసీ ఒకటో వార్డు బాలాజీనగర్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు బంగారు, ఇద్దరు సిల్వర్ పతకాలు సాధించారు. వీరిలో బి.బలరామ్, ఎ.ప్రవీణ్‌కుమార్, బి.హర్షవర్ధన్ బంగారు పతకాలు సాధించగా ఎస్.అప్పల పైడిరాజు, కె.చైతన్య సిల్వర్ పతకం సాధించారు. ఈ సందర్భంగా వీరిని కోచ్ అర్జి హరి సోమవారం అభినందించారు.

మహాత్ముని మార్గం అనుసరణీయం

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- వాడవాడలా జాతిపిత గాంధీజీకి నివాళి



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో సేకరించిన మట్టిని ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

భీమునిపట్నం: జాతిపిత మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్ముని విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ అహింసా మార్గాన్ని ఎంచుకుని చేసిన పోరాటాలు, దీక్షలు చాలా గొప్పవని కొనియాడారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవాలని సూచించారు. ఇదే సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా దేశం – నా మట్టి కార్యక్రమం కింద సేకరించిన మట్టిని ప్రదర్శించారు. ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈవో శివరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

- వైఎస్సార్ సీపీ 3వ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు, బోయివీధి జాలరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా తీరంలో మహాత్ముని విగ్రహానికి నివాళులర్పించారు.

పీఎం పాలెం: జీవీఎంసీ 6వ వార్డులోని బక్కన్నపాలెం ఏపీఎస్‌సీ పోలీస్ శిక్షణ కేంద్రంలో గాంధీ చిత్రపటానికి 16వ బెటాలియన్ కమాండెంట్ గౌతమి శాలి ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. అదనపు కమాండెంట్ పి.శ్యామ్యూల్ జాన్, అసిస్టెంట్ కమాండెంట్ జీవీ ప్రభాకర్, స్థానిక అధికారులు వీవీవీ సత్యనారాయణ, టి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

- పీఎం పాలెం తులసీనగర్ పార్కులో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఐస్సాక్, తులసీనగర్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ గాదె రోశిరెడ్డి, అధ్యక్షులు బ్రహ్మాజీ, వనితా వాకర్స్ అధ్యక్షురాలు డి.రాజేశ్వరి, క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తగరపువలస: జాతిపిత మహాత్మాగాంధీ, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం పలుచోట్ల వారికి పలువురు నివాళులర్పించారు. లక్ష్మీపురం పంచాయతీలో గాంధీజీ విగ్రహం వద్ద వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, సర్పంచ్ లచ్చుబుగత జగదీశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గాడు తాతినాయుడు, కరుభుక్త అప్పలనారాయణ, కరుభుక్త జోగినాయుడు నివాళులర్పించారు.

- రామన్నపేట సాయిరవీంద్ర పాఠశాలలో, చెరకుపల్లి అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. కరస్పాండెంట్ బోగెల కృష్ణ, ప్రిన్సిపాల్ వాంద్రాసి సతీష్ పాల్గొన్నారు. భీమిలి ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులు గాంధీజీకి నివాళులర్పించారు.
- బీజేపీ తగరపువలస అధ్యక్షురాలు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో భీమిలి రోడ్డులో స్వచ్ఛ భారత్ చేపట్టారు. తోనంగి రాము, సాధూరావు, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, ధరణి, విజయ, సాయి, సుజిత్, రాజీవ్, ప్రేమ్, సాయి, మంగవేణి, లక్ష్మి పాల్గొన్నారు.

మధురవాడ: చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, వైఎస్సార్ సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, నాయకులు పిల్లా సూరిబాబు, పీవీజీ అప్పారావు, పోతిన పైడిరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, నాగోతి తాతారావు తదితరులు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

- జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో గాంధీ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, అప్పారావు, భవానీ, బండారు శివలక్ష్మి నివాళులర్పించారు.
- వైఎస్సార్ సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వతంత్రనగర్‌లో సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ వంకాయల మారుతీప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ కుడితి రామారావు, రైల్వే బోర్డు సభ్యుడు ఎన్.బాబ్జి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పెంద్ర అప్పన్న, బంగారు ప్రకాశ్, పాపారావు, అల్లాడ లింగేశ్వరరావు, తమ్మినేని వరలక్ష్మి, కావ్య నివాళులర్పించారు.
- చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని బాపూజీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ 6వ వార్డు గౌరవ అధ్యక్షుడు గాదే రోశిరెడ్డి, అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, పోతిన ప్రసాద్, పోతిన శివ, సియాద్రి కనకరాజు, నగరాలు కార్పొరేషన్ డైరెక్టర్ లోహిత్ తదితరులు నివాళులర్పించారు.

కొమ్మాది: జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి, నాయకులు ఉప్పులూరి గోపి, అల్లాడ ఉమా మహేశ్వరరావు, అప్పలరాజు, నొడగల రాంబాబు, అప్పలస్వామి, వర్మరాజు, శ్యామ్ నివాళులర్పించారు.

- కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయలో ప్రిన్సిపాల్ కె.సంజయ్ విద్యార్థుల సమక్షంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. నేటి యువత గాంధీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వీసీ దయానంద సిద్దవట్టం నివాళులర్పించారు.

పద్మనాభం: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీపీ కంటుబోతు రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ పి.రాధ, ఈఓఆర్డీ కుమార్ పాల్గొన్నారు.

ఆనందపురం : మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కె.కరుణాకరరావు, పడాల రాము, తదితరులు పాల్గొన్నారు.



బక్కన్నపాలెంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్యామ్యూల్ జాన్



లక్ష్మీపురంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అవంతి కళాశాల విద్యార్థులు



సాగర్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాంబాబు, తదితరులు



చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వైఎస్సార్ కాలనీలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సాయిరవీంద్ర విద్యార్థులు



చంద్రంపాలెం హైస్కూల్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు



తులసీనగర్ పార్కులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో బీజేపీ తగరపువలస నాయకులు

ఆస్పత్రికెళ్లి వృద్ధురాలికి పింఛన్ అందజేత



అప్పల నర్సమ్మకు నగదు అందిస్తున్న వలంటీర్

భీమునిపట్నం: ప్రాణాపాయ స్థితిలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జీవీఎంసీ 3వ వార్డు కృష్ణాకాలనీకి చెందిన కంటుభుక్త అప్పలనర్సమ్మ (78)కు వలంటీర్ బుగత దీప్తి హాస్పిటల్‌కు వెళ్లి పింఛన్ అందించింది. దీప్తి పనితీరును వృద్ధురాలి కుటుంబ సభ్యులు ప్రశంసించారు.

పరదేశిపాలెం నుంచి పెందుర్తి వెళ్లి...



పెందుర్తిలో సుబ్బారావుకు నగదు అందిస్తున్న వలంటీర్

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్ – 2 పరదేశిపాలెం 51వ నంబరు సచివాలయం పరిధిలో నివసిస్తున్న 90 ఏళ్ల వై.సుబ్బారావు అనారోగ్య కారణాల వల్ల పెందుర్తిలోని కుమారుడి వద్ద ఉండడంతో వలంటీర్ పంపాన మహేశ్వరరావు సోమవారం అక్కడకు వెళ్లి పింఛన్ నగదు అందించారు.

పేదలకు దుస్తుల పంపిణీ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న జంగం జోషి

ఆనందపురం : మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని వేములవలసలో పేదలకు సోమవారం దుస్తులు పంపిణీ చేశారు. కారుణ్య క్యాన్సర్ నివారణ సొసైటీ, హెచ్ఐవీ ఫౌండేషన్, లీడర్ సొసైటీ సంయుక్తంగా 20 మంది పేదలకు లుంగీలు, తువ్వాళ్లు అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ జంగం జోషి, సభ్యులు ఆనందరావు, కె.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు బైక్ ర్యాలీ

మధురవాడ: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం కాకుండా కాపాడుకునేందుకు ఉత్తరాంధ్ర 6 జిల్లాల్లో ద్విచక్ర వాహన యాత్రలు చేపడుతున్నట్టు సీపీఎం మధురవాడ జోన్ కార్యదర్శి డి.అప్పరాజు చెప్పారు. సోమవారం మధురవాడలో ఆయన ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని పార్టీ మధురవాడ కార్యవర్గ సభ్యురాలు డి.భారతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం ద్వారా పరిశ్రమను కాపాడుకోగలమని చెప్పారు. ఈ నెల 5న యాత్ర ముగింపు సందర్భంగా కూర్మన్నపాలెం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారన్నారు. ర్యాలీ సాయిరాం కాలనీ, కొమ్మాది, కే2, కే1, కే3 కాలనీలు, బక్కన్నపాలెం, పీఎం పాలెం, కార్‌షెడ్ మీదుగా మధురవాడ వంతెన పైనుంచి కొమ్మాది జంక్షన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్లకార్డులు, జెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పి.రాజ్‌కుమార్, జి.కిరణ్, ఈ.గౌరి, ఎస్.రాములప్పడు, కె.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాది జంక్షన్‌లో బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న భారతి

సచివాలయాలతో సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: గ్రామ స్థాయిలోని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయాలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాత కొవ్వాడ, పెంట గ్రామాల్లో సోమవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం 50 కిలో మీటర్ల దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్, మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఉండేందుకే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారన్నారు. సచివాలయాల ద్వారా 535 రకాల సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఇంకా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకునేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి తనతోపాటు అధికారులను పంపించారన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగిస్తున్నామన్నారు. పైసా లంచం తీసుకోకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని నాలుగు నెలల్లో జరగనున్న ఎన్నికల్లో మరోసారి సీఎంను చేయాలని కోరారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లకు మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి సమస్య పరిష్కరించాలని, తమ తోటలకు రోడ్డు వేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ పి.రాధ, కొవ్వాడ ఎంపీటీసీ సభ్యురాలు బోని రమణమ్మ, నాయకులు కోన రమణ, గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, ఈర్ల ఈశ్వరావు, బి.వి.ఎస్.ఎన్.రాజు, జి.వి.కె.కె.వర్మ, సుంకర నారాయణరావు పాల్గొన్నారు.



పాత కొవ్వాడలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు

ప్రాచీన కళలను పరిరక్షించాలి

భీమునిపట్నం: భీమిలిలో కళాసాహితి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జర్మనీలో ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారిగా పనిచేస్తున్న పి.సాహిత్య మాట్లాడుతూ అంతరించిపోతున్న ప్రాచీన కళలను విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా పిల్లలను కళల్లో ప్రోత్సహించాలని కోరారు. సీఐ డి.రమేష్ మాట్లాడుతూ కళలంటే తనకు ఎంతో ఇష్టమని, కళాసాహితి చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కళాసాహితి అధ్యక్షులు పి.రాజేంద్రప్రసాద్ వర్మ, గౌరవ అధ్యక్షులు రేలంగి పెదబాబు, కార్యదర్శి అడిదం సన్యాసిరాజు, కోశాధికారి కాళ్ల సన్నీ, సభ్యులు ముసునూరి సూర్యశ్రీనివాస్, అడిదం కిశోర్, ఎం.కోటయ్య, పి.భరద్వాజ్ , సన్నిబాబు పాల్గొన్నారు.



విద్యార్థినికి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందిస్తున్న ఐఎఫ్ఎస్ అధికారి సాహిత్య, సీఐ రమేష్

కుల వివక్షతో ఇబ్బందులు

భీమునిపట్నం: కుల వివక్ష వల్ల ఎన్నో వర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారని కుల వ్యతిరేక పోరాట సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి అన్నారు. ఈ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కీతిన్‌పేట సమీపంలోని అంబేడ్కర్ కాలనీ వద్ద సంఘ జెండాలను ప్రదర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధునిక యుగంలో ఎంతో ముందుకు పోతున్నా దళితుల పట్ల వివక్ష, దౌర్జన్యాలు తగ్గడం లేదన్నారు. మామిడి శివ, కోరాడ కృష్ణవేణి, గౌరి, రామారావు పాల్గొన్నారు.

300 మందికి వైద్య పరీక్షలు

పద్మనాభం : గాంధీ జయంతి సందర్భంగా పద్మనాభం మండలంలోని కురపల్లిలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మూడు వందల మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు పి.వెంకయ్య, శివరామకృష్ణ, ప్రియ, అనూష్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవి కుమార్, ఆర్.శ్రీనివాసరావు, పి.కృష్ణారావు పాల్గొన్నారు.



రోగులకు మందులు అందిస్తున్న రవికుమార్

5న మెగా రక్తదాన శిబిరం

మద్దిలపాలెం: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 5న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. 13ఏ బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థులు ఈ శిబిరంలో రక్తదానం చేయనున్నారని పేర్కొన్నారు. కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారి బి.సన్యాసినాయుడు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

కొత్తమ్మతల్లికి ప్రత్యేక అలంకరణ

తగరపువలస: భీమిలి జోన్ ఒకటో వార్డు సంతపేట, కొత్తపేట తదితర గ్రామాల అమ్మవారు కొత్తమ్మతల్లిని సోమవారం సాయంత్రం భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వర్‌కుమార్ బంతి, గులాబీ దండలతో అలంకరించారు. ఈ ప్రత్యేక అలంకరణతో మంగళవారం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించనున్నారు. సంతపేట రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అలంకరణకు మధుసూదన ప్రతాపరావు, కవిత దంపతులు ఆర్థిక సహకారం అందించారు.



గులాబీ, బంతిపూల దండలతో అలంకరించిన కొత్తమ్మతల్లి